



మగ్గం నేస్తున్న కార్మికురాలు

చేనేత రంగానికి చేయూత కరువైంది. మగ్గాలున్నా చేయడానికి పనిలేక కార్మికులు పస్తులుంటున్నారు. ఐదేళ్ల నుంచి రాయితీలు అందడం లేదు. వస్త్రాల కొనుగోలులో ఆప్కో చొరవ చూపించడం లేదు. చేనేత సహకార సంఘాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. తీసుకున్న అప్పులు తీర్చే దారి కనిపించక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. గతంలో మగ్గం ఉన్న కార్మికులకే వైఎస్సార్ నేతన్ననేస్తం పథకాన్ని అమలు చేశారు. చేనేత వస్త్రాల తయారీలో అనుబంధ పనులు చేసే కార్మికులను ఈ పథకం ద్వారా ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోలేదు. సొంత మగ్గాలు లేనివారు షెడ్డు కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరు ఎటువంటి పథకాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చేనేతకు చేయూత అందించాలని కార్మికులు కోరుతున్నారు.- ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం

చేనేతకు చేయూతేదీ?

పనిలేక కార్మికులు పస్తులు

- ఐదేళ్లుగా అందని రాయితీలు
- చేనేత వస్త్రాల కొనుగోలుపై ఆప్కో నిర్లక్ష్యం
- అప్పుల ఊబిలో సహకార సంఘాలు
- వీటికి త్రీమెన్ కమిటీలే దిక్కు

ఉపాధి అవకాశాలేవి?

వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు చేనేత రంగాన్ని పక్కనపెట్టేసింది. 2018వ సంవత్సరం నుంచి ఇవ్వాల్సిన బకాయిలను ఇవ్వకుండా నిలిపివేసింది. చేనేత కార్మికులకు సంబంధించి కొన్ని కుటుంబాలకు మాత్రమే ఏడాదికి రూ.24వేలు ఇచ్చింది. కానీ రోజువారీ పనికల్పించక పోవడంతో చేనేత కుటుంబాలు చేసేందుకు పనిలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. కృష్ణాజిల్లాలో 33 చేనేత సహకార సంఘాలు ఉండగా, పెడన పరిసర ప్రాంతాల్లోనే 23 చేనేత సహకార సంఘాలున్నాయి. జిల్లాలోని 33 చేనేత సంఘాలకు రూ.10కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లోనే ఉన్నాయి. చేనేతవస్త్రాలకు గత ఐదేళ్లుగా రిబేటు ఇవ్వకుండా నిలిపివేయడంతో చేనేత సహకార సంఘాలు ఆర్థిక సమస్యల్లో పడ్డాయి. దీంతో సొసైటీల మూలధనంలో నుంచి నగదును తీసి సిబ్బంది జీతభత్యాలు, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లిస్తూ వస్తున్నారు. చేనేత వస్త్రాల కొనుగోలు అంతంతమాత్రంగానే చేయడంతో సొసైటీల్లో నిల్వ ఉన్న వస్త్రాలు మార్కెటింగ్‌కు నోచుకోక, బకాయిలు పేరుకుపోయి చేనేత సహకార సంఘాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కార్మికులకు పనిచేసేందుకు కనీసం నూలు కూడా ఇవ్వలేని స్థితికి చేరాయి.

ఆప్కో నుంచి ఆదరణ కరువు

చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను కొనుగోలు చేసేందుకు ఆప్కోను ఏర్పాటు చేశారు. ఆప్కో ద్వారా చేనేత సంఘాల నుంచి వస్త్రాలను కొనుగోలు చేయడం లేదు. పవర్‌లూమ్స్‌పై తయారైన వస్త్రాలను ఆప్కో కొనుగోలు చేస్తూ, బిల్లులను చకాచకా మంజూరు చేస్తున్నారు. ఆప్కో ద్వారా మొక్కుబడిగా చేనేత వస్త్రాలను తక్కువ మొత్తంలో కొనుగోలు చేసినా, బిల్లులు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తోంది. దీంతో చేనేత కార్మికులపై ఈ ప్రభావం పడుతోంది. చేనేతకార్మికులు తయారు చేసిన వస్త్రాలను సర్వశిక్ష ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పి ఆప్కో తప్పించుకుంటోంది.

ఐదేళ్లుగా పెరగని మజూరీ ధరలు

ఐదేళ్లుగా చేనేత వస్త్రాల మజూరీ ధరలు పెరగలేదని చేనేత కార్మికులు చెబుతున్నారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకుని మజూరీ ధరలను పెంచాలని కార్మికులు కోరుతున్నారు. రూ.1000 ధర పలికే ఒక చీరను నేస్తే కార్మికులకు కేవలం కూలీగా రూ.300 మాత్రమే మిగులుతాయని చెబుతున్నారు. ఈ చీరకు జీఎస్టీగా రూ.120 వసూలు చేస్తుండటంతో మరింతభారం పడుతోందని వాపోతున్నారు. వారసత్వంగా వస్తున్న వస్త్రాల తయారీని చాలామంది వదలి వేరే పనుల వైపునకు మళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కార్మికులు కోరుతున్నారు.

నేతన్నల డిమాండ్‌లు ఇవే..

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కుదేలైన చేనేతరంగాన్ని ఆదుకోవాలని చేనేత కార్మికులు కోరుతున్నారు.
- చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి.
- ఆప్కోకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి సర్వస్వతంత్ర వ్యవస్థగా గుర్తింపు ఇవ్వాలి.
- అన్ని జిల్లాల్లో ఆప్కో విక్రయశాలలు ఏర్పాటు చేసి చేనేత వస్త్రాలకు మార్కెటింగ్‌ను పెంచాలి.
- కొనుగోలు చేసిన వస్త్రాలకు సంబంధించిన బకాయిలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలి.
- షెడ్డు కార్మికులను నేతన్ననేస్తం పథకంలో చేర్చి ఆర్థికంగా ఆదుకోవాలి.
- చేనేత సహకార సంఘాలు తీసుకున్న రుణాలకు పావలావడ్డీని అమలు చేయాలి.
- నూలుపై సబ్సిడీ ఇవ్వాలి.
- చేనేతసహకార సంఘాలలో పనిచేసే కార్మికుల కోసం ఏర్పాటు చేసిన త్రిఫ్టఫండ్ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి.
- చేనేత సహకార సంఘాల వార్షిక టర్నోవర్‌పై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల భాగస్వామ్యంతో మార్కెటింగ్ ఇన్సెంటివ్‌ను అమలు చేయాలి.
- చేనేతవృత్తి పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రబడ్జెట్‌లో నిధుల కేటాయింపును పెంచాలి.
- చిలపనూలుపై, చేనేతవస్త్ర ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గించాలి.
- స్టేట్ వీవర్స్‌అండ్ వెల్ఫేర్ అండెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలి.
- పవర్‌లూమ్స్, టెక్స్‌టైల్ మిల్లులు చేనేత వస్త్రాలను తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి
- చేనేత మగ్గాలపైనే వస్త్రాలు తయారు చేసేలా చర్యలు తీసుకుని కార్మికులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి.
- అర్హులైన కార్మికులందరికీ ఏటా రూ.24వేలను అందించాలి.



పులిగడ్డ గ్రామ శివారు పొలాల్లోని మేటలను తొలగిస్తున్న రైతు మండలి శేషు

అడుగు మందాన మేటలు

వరదతో పొలాల్లో పేరుకుపోయిన ఇసుక

- ఎలా తొలగించాలో తెలీక రైతుల అవస్థలు
- ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు

కృష్ణానది వరదలు దివి ప్రాంతంలోని లంక గ్రామాల రైతులను కోలుకోలేని రీతిలో దెబ్బతీశాయి. వేలాది రూపాయలు ఖర్చు చేసి సాగుచేసిన వాణిజ్య పంటలు వరదల కారణంగా నష్టపోయి ఓవైపు ఇబ్బంది పడుతుంటే... వరదలు తెచ్చి పోసిన ఇసుక మేటలు తొలగింపు అదనపు భారంగా మారి రైతులను కుంగదీస్తోంది. అవనిగడ్డ మండల పరిధిలోని రేగుల్లంక, పులిగడ్డ, వేకనూరు, దక్షిణ చిరువోలులంక లంక భూముల్లో మళ్లీ సాగు చేద్దామని సమాయత్తమవుతున్న రైతులకు ఇసుక మేటలు తొలగింపు అతి పెద్ద భారంగా మారిపోయింది. అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ శివారు రేగుల్లంక ప్రాంతంలో 300 ఎకరాల్లో అడుగు మందాన ఇసుక మేటలు వేశాయి. వాటిని తొలగిస్తేనే గానీ పంట సాగు చేసుకోలేని దుస్థితిలో రైతులు కొట్టు మిట్టాడుతున్నారు.

అవనిగడ్డ : ఓ వైపు వేలాది రూపాయలు వెచ్చించి సాగు చేసిన పంటలు నష్టపోయి బాధపడుతున్న రైతులకు మేటలు తొలగించేందుకు చేతిలో చిల్లిగవ్వ లేక ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. లంక గ్రామాల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా దాదాపు 95 శాతానికిపైగా ఇళ్లు వరదల్లో నీట మునిగిపోవటంతో ప్రతి కుటుంబం కనీసంగా రూ.30 వేల నుంచి రూ.50 వేల విలువైన ఉపకరణాలను నష్టపోయింది. వాణిజ్య పంటలు సాగుచేసే ఒక్కో రైతు ఎకరాకు రూ.50 నుంచి రూ.లక్షన్నరకుపైగా నష్టపోయారు. వరద ఇళ్లను కూడా ముంచెత్తటంతో ఇంటిని సర్దుకునేందుకే చేతిలో డబ్బులు లేక అల్లాడుతున్న రైతులు మళ్లీ తమ పొలాల్లో పంట వేసుకునేందుకు సమాయత్తమవడం ఓ పెద్ద సమస్యగా మారిపోయింది. పులిగడ్డ, రేగుల్లంక, వేకనూరు లంక భూములు, దక్షిణ చిరువోలులంకలోని కొన్ని ప్రాంతాల్లో అడుగు మందాన వేసిన ఇసుక మేటలు తొలగించాలంటే ఎకరాకు కనీసం రూ.6 వేలు ఖర్చు అవుతుంది. ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపోయిన రైతులు గృహోపకరణాలు సమకూర్చుకోవటం, పొలాల్లోని మేట తొలగించుకునేందుకు డబ్బులు అప్పు పుట్టని పరిస్థితి ఏర్పడటంతో ప్రభుత్వమే తమ కష్టాన్ని తొలగించాలని కోరుతున్నారు. పులిగడ్డ శివారు రేగుళ్లంక గ్రామంలో దాదాపు 300 ఎకరాల్లోని మేట తొలగించేందుకు అక్కడి రైతులు మండలి శేషు, ప్రసాద్ తదితరులు డోజర్‌తో కూడిన ట్రాక్టర్లను అద్దెకు తెప్పించి పొలాల్లో వేసిన మేటను తొలగించేందుకు ప్రయత్నిస్తుండగా, ఒక్కో ఎకరంలోని మేటను తొలగించేందుకు 15 గంటలకుపైగా మిషన్ పని చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. దక్షిణ చిరువోలులంక, వేకనూరు లంక గ్రామాలు, పులిగడ్డ లంక గ్రామాలు, మోపిదేవి మండలం బొబ్బర్లంక, కోసూరువారిపాలెం, నాగాయితిప్ప, చిరువోలులంక ప్రాంతాల్లోని కరకట్ట దిగువన ఉన్న పొలాల్లో దాదాపు 1500 ఎకరాల మేర పొలాల్లో ఇసుక మేటలు వేశాయని రైతులు వాపోతున్నారు.

వరద ఎన్యూమరేషన్ రీ వెరిఫికేషన్ పూర్తి

- ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం రెండు రోజులు నిర్వహణ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : బుడమేరు, కృష్ణా వరద బాధితుల ఫ్లడ్ ఎన్యూమరేషన్‌కు సంబంధించిన రీ వెరిఫికేషన్ ప్రక్రియను ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం నూరు శాతం పూర్తి చేసింది. రీ వెరిఫికేషన్ ప్రకారం నమోదైన డేటాను రాష్ట్ర ప్రభుత్వానికి మరోమారు జిల్లా యంత్రాంగం పంపింది. విజయవాడ నగర పరిధిలో తూర్పు, పశ్చిమ, నార్త్, సెంట్రల్ మండలాల పరిధిలో మొత్తం 4036 మంది ఎన్యూమరేటర్లు నాలుగు రోజుల పాటు ఇంటింటికీ తిరిగి ఫ్లడ్ ఎన్యూమరేషన్ నిర్వహించారు. వీరంతా కలిసి దాదాపుగా 1,75,000 ఇళ్లకు ఎన్యూమరేషన్ నిర్వహించారు. ఏ ఒక్కరూ నష్టపోకూడదని ప్రభుత్వం పదేపదే చెబుతుండటంతో.. హౌస్‌హోల్డ్స్ కాకుండా ఇంకా ఎవరైనా నష్టపోయారేమోనని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇలా దాదాపుగా పది వేల మందిని గుర్తించి వారికి కూడా ఎన్యూమరేషన్ నిర్వహించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోకి నీళ్లు వచ్చిన వారితో పాటు, ఫస్ట్‌ఫ్లోర్‌లో ఉంటున్న వారికి కూడా న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించటంతో ఈ మేరకు సమగ్రంగా ఫ్లడ్ ఎన్యూమరేషన్‌ను జిల్లా యంత్రాంగం చేయించింది. అంతిమంగా నిర్వహించిన సర్వేలో తీవ్ర నష్టం జరిగినట్టుగా వెలుగు చూసింది. ప్రధానంగా ఫ్లడ్ ఎన్యూమరేషన్ ద్వారా 30,893 ఇళ్లకు డ్యామేజీ కలిగిందని తేలింది. ఆ తర్వాత 43,281 వాహనాలకు డ్యామేజీ అయిందని, గృహోపకరణాలలో ప్రధానంగా ఎలక్ట్రానిక్ పరికరాలైన 31,436 ఫ్రిజ్‌లు, 26,723 టీవీలు, 21,153 వాషింగ్ మెషీన్లు, 2051 ఏసీలకు నష్టం జరిగిందని తేలింది. గేదెలు, గొర్రెలు, కోళ్లు కలిపి 16,834 ప్రాణులకు నష్టం జరిగిందని గుర్తించారు. ప్రభుత్వం ఏ ఒక్కరూ నష్టపోకూడదన్న ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం రీ వెరిఫికేషన్‌కు ఆదేశించింది. రీ వెరిఫికేషన్‌ను గత రెండురోజులుగా విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం పూర్తి సమగ్ర వరద నష్టం ఏమిటన్నది జిల్లా యంత్రాంగం దగ్గర ఉంది. ఈ వరద నష్ట నివేదికను ప్రభుత్వానికి జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ప్రభుత్వం ఈ నష్టంపై మదింపు చేసి ఇంటికి ఎంత సహాయం అందించగలమన్నది ప్రకటించాల్సి ఉంది. ప్రభుత్వం ఇంటికి ఎంత సహాయం అందిస్తామని ప్రకటన చేస్తుందో దానికి అనుగుణంగా వెంటనే బడ్జెట్ కూడా విడుదల చేసే అవకాశం ఉంది. సీఎం రిలీఫ్ ఫండ్‌కు వచ్చిన నిధులను సహాయకంగా ఉపయోగించనున్నారు. ఈ నిధులు సరిపోకపోతే ప్రభుత్వం మిగిలిన మొత్తాన్ని భరిస్తుంది.

పరిశుభ్రతతో ఆరోగ్యం



6లో..

చల్లపల్లిలో స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలు ప్రారంభించిన కలెక్టర్

- విద్యార్థుల ర్యాలీ, మానవహారం



కండ్రికలో ఇంకా తొలగని బురదతో మహిళ అవస్థలు

కవులూరి కిషోర్‌కుమార్... జక్కంపూడి కాలనీలోని బ్లాక్ నంబరు 137లో నివాసి. వండ్రింగి పని చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు. పెద్ద కుమార్తె ఇంటర్ చదువుతోంది. చిన్న కుమార్తె తొమ్మిది, మూడో కుమార్తె ఏడో తరగతి చదువుతున్నారు. ఇటీవల వచ్చిన వరదలకు సర్వం కోల్పోయారు. నీళ్లు మెట్ల వద్దకు వచ్చే సరికి అన్నీ సర్దుకోవడం మొదలుపెట్టారు. రెండో కుమార్తెకు ఓణీల ఫంక్షన్ చేయడానికి ఉపయోగపడతాయని రూ.16 వేలను భద్రం చేసుకున్నాడు. కుటుంబమంతా సామాన్లు సర్దుకుంటున్న సమయంలో నీళ్లు పెరిగిపోయాయి. బీరువాలో ఉన్న వస్తువులు, డబ్బులు తీస్తుండగా పాములు ఇంట్లోకి వచ్చాయి. పిల్లలు వాటిని చూసి పెద్దగా అరవడంతో కిషోర్ కుమార్ భార్య కంగారుపడి డబ్బులను నీటిలో పడేసింది. ఆ వరద నీటిలోనే డబ్బులు కొట్టుకుపోయాయి.

మల్లిపాముల వర్ధన్... 18 సంవత్సరాలు. ఉడా కాలనీ ఈడబ్ల్యూఎస్‌లో ఉంటాడు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుడమేరు వరద ఛాతి వరకు వచ్చింది. ఎదురింట్లో ఉన్న వృద్ధుడిని కాపాడడానికి వెళ్లాడు. ఆ వృద్ధుడ్ని బయటకు తీసుకొచ్చి రెండంతస్తుల భవనం ఎక్కించాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా వరద ప్రవాహం పెరిగిపోయింది. అందులో కొట్టుకుపోయాడు. వరద వచ్చిన నాలుగు రోజుల తర్వాత మూడు వీధుల అవతల మృతదేహం తేలింది.

గడపకో గాథ!

బుడమేరు వరదతో సర్వం కోల్పోయిన బాధితులు

- జరిగిన నష్టం చూసి అంతులేని ఆవేదన
- వస్తువులు నిన్న నీళ్లలో... నేడు రహదారులపై...

- కొన్ని ప్రాంతాల్లో ఇంకా తొలగని బురద
- అద్దెల కోసం ఇంటి యజమానుల సతాయింపు
- ఇంటి మరమ్మతుల భారం బాధితులపైనే
- నానిపోయిన నోట్సులు, పాఠ్య పుస్తకాలు
- మళ్లీ 'మొదలు' పెడుతున్న ఉపాధ్యాయులు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ) : బుడమేరు వరద బెజవాడను భయపెట్టింది. కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. వరద తగ్గాక మిగిలిన బురదను కడుక్కుంటున్న బాధితులు నీళ్లలో నానిన వస్తువులను ఇప్పుడు రోడ్లపై ఆరేసుకుంటున్నారు. పది రోజులపాటు పనులు వదలేసుకుని పస్తులు ఉన్న బాధితులు ఇప్పుడిప్పుడే కూలి పనికెళ్తున్నారు. కొన్ని ఇళ్లలో బురద తొలగిపోయినా ఇంకా చెమ్మదనం పోలేదు. జక్కంపూడి కాలనీలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. పీకల లోతు వరకు నీళ్లు వచ్చినప్పుడే దొంగలు తలుపులు పగలగొట్టి వస్తువులు, నగదు ఎత్తుకుపోయారు. చెమ్మదనం ఉందని మేడలపై నిద్రపోతే మిగిలిన వస్తువులను ఉండనివ్వరని బాధితులు చెబుతున్నారు. అందుకోసమే చెమ్మదనం ఉన్నా ఇళ్లలోనే ఉంటున్నామని వివరిస్తున్నారు. మరోపక్క కండ్రిగ, ఉడా కాలనీ, అంబాపురంలో ఇంకా వరద నీరు పూర్తిగా తొలగిపోలేదు. కొన్నిచోట్ల మోటార్లతో నీటిని తోడుతున్నారు. మరికొన్నిచోట్ల గండ్లు కొట్టారు. ఖాళీ స్థలాల్లో నిలిచిన నీరు పోయే మార్గం కనిపించడం లేదు. దీంతో అక్కడ దోమల బెడద పెరిగిపోతోంది.

అద్దె ఇళ్లలో అన్నింటికీ నివశించేవారిదే బాధ్యత

అజిత్‌సింగ్ నగర్, రాజీవ్‌నగర్, వాంబేకాలనీ, కండ్రిక ప్రాంతాలు శివారున ఉండడంతో అద్దెలు తక్కువగా ఉంటాయని చాలామంది ఇక్కడికి అద్దెలకు వచ్చారు. వివిధ జిల్లాల నుంచి ఉపాధి కోసం వలస వచ్చినవారు ఈ ప్రాంతాల్లోనే అద్దెకు ఉంటున్నారు. బుడమేరు మొత్తం ముంచేయడంతో చాలా ఇళ్లు పూర్తిగా మునిగిపోయాయి. బహుళ అంతస్తులున్న భవనాల్లో మొదటి అంతస్తులు మునిగాయి. కొన్ని ఇళ్లల్లో ఇంటి యజమానులు పైఅంతస్తులో నివాసం ఉండి, కింది అంతస్తులను అద్దెలకు ఇచ్చారు. మరికొంతమంది ఈ ప్రాంతాల్లో ఇళ్లను నిర్మించుకుని మరోచోట నివాసం ఉంటున్నారు. ఇక్కడ ఉన్న ఇళ్లను అద్దెలకు ఇచ్చారు. నగరంలో మొత్తం 32 డివిజన్లలో ఉన్న ప్రాంతాలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. ఈనెల పదో తేదీ వరకు ఈ ప్రాంతాలన్నీ నీటి ముంపులోనే ఉన్నాయి. బాధితులు క్రమంగా ఇళ్లను శుభ్రం చేసుకుంటున్న సమయంలో యజమానులు వారికి షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నారు. అద్దెలు చెల్లించాలని బాధితులపై ఒత్తిడి పెంచుతున్నారు. వరద ఉధృతికి పాడైపోయిన ద్వారాల తలుపులు, సెల్ఫ్‌లు, బాత్‌రూం తలుపులను మరమ్మతులు చేయించుకోవాలని బాధితులకు తెగేసి చెప్తున్నారు. కొన్ని ఇళ్లలో మోటార్లు కాలి పోయాయి. కొత్త మోటార్లను ఏర్పాటు చేయించుకోవాలని చెబుతున్నారు. కొంతమంది యజమానులు పాడైనవన్నీ మరమ్మతులు చేయించుకోవాలని చెప్తుంటే, మరికొంతమంది మాత్రం రిపేర్లు చేయించుకున్న తర్వాత డబ్బులు ఇస్తామని చెబుతున్నారు. దీంతో బాధితుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడినట్టవుతోంది.



బొమ్మసాని సుబ్బారావు నగర్‌లో బురద తొలగింపు

ఎన్టీఆర్ జిల్లాలో 11,693 మంది విద్యార్థుల పుస్తకాలు నీటిపాలు

వరదలకు లక్షలాది కుటుంబాలు నీటిలో ఉండిపోయాయి. ఇంట్లో ఉన్న పాత్రలు, బయట పెట్టుకున్న వాహనాలు కొట్టుకుపోయాయి. విద్యార్థులు ఆస్తిగా భావించే పుస్తకాలన్నీ ముద్దయిపోయాయి. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మొత్తం నీళ్లలో కొట్టుకుపోయాయి. బుడమేరు ముంపులో మునిగిన అన్ని ప్రాంతాల్లో పాఠశాలలు నాశనమైపోయాయి. ఈ వరదల వల్ల ఎన్టీఆర్ జిల్లాలో 11,693 మంది విద్యార్థులకు నష్టపోయినట్టు విద్యాశాఖాధికారులు నిర్ధారించారు. వారిలో విజయవాడలో ముంపు బారిన పడిన 32 డివిజన్లలో మొత్తం 4-5వేల మంది విద్యార్థులు ఉంటారని అంచనా వేశారు. ఇప్పటి వరకు పూర్తయిన 40శాతం సిలబస్‌కు సంబంధించి మళ్లీ నోట్స్ చెప్పాల్సి ఉంటుంది. ముంపులో ఉన్న అన్ని పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు, ట్యాబ్‌లు, కంప్యూటర్లు పూర్తిగా పాడైపోయాయి. వాటినీ ఎండలో ఆరబెడుతున్నారు. వరదల్లో నష్టపోయిన బాధిత విద్యార్థుల లెక్కలు తేలాయని, వారికి త్వరలోనే యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ఉన్న కిట్స్‌ను అందజేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. - మిగతా 6లో



వైఎస్సార్‌కాలనీలోని పాఠశాలలో పుస్తకాలను ఆరబెట్టుకుంటున్న విద్యార్థి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

బీసీల అభ్యున్నతే లక్ష్యం

రాష్ట్ర పండుగగా విశ్వకర్మ జయంతి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

వన్‌టౌన్, సెప్టెంబరు 17 : బీసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, టీడీపీ ప్రభుత్వంలోనే బీసీలకు పూర్వవైభవం వచ్చిందని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ భవన్‌లో మంగళ వారం నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. చేతి వృత్తులకు ఆద్యుడిగానూ విశ్వ కర్మను ఆరాధిస్తున్నామన్నారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వ హించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఈ మేరకు జీవో కూడా విడుదల చేశారన్నారు. ఆయనే స్వయంగా విశ్వకర్మ జయంత్యుత్సవంలో పాల్గొనాలని భావించినా అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయార న్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల పార్టీగా ముద్ర పడిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ఎన్నో కార్యక్రమాలు, పథకాలను అమలు చేశారన్నారు. బీసీల అభ్యు న్నతి కోసం 2019కు ముందు అమలు చేసిన పథకాలన్నింటినీ వర్తింపజేయ నున్నట్టు మంత్రి తెలిపారు. బీసీ కార్పొరేషన్‌ను పటిష్టపర్చి వెనుకబడిన తర గతులకు వెన్నుదన్నుగా చంద్రబాబు ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. బీసీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేస్తామని, యువతకు స్వయం ఉపాధి లక్ష్యంగా రుణాలు అందచేస్తామని వెల్లడించారు. విశ్వబ్రాహ్మణ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. అనంతరం మంత్రిని విశ్వబ్రాహ్మణులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి కోలా భాస్కర్, విశ్వకర్మ కార్పొరేషన్ జేఎండీ తనూజారాణి, జేఎంబీజీ ఉమాదేవి, హైకోర్టు అడ్వకేట్ చేవూరి రామస్వామి, బీసీ నాయకులు వి.గురుమూర్తి, టి.జయప్రకాష్ నారా యణ, సింహాద్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే మార్చి లోగా ఇళ్లు నిర్మించుకోవాలి

హౌసింగ్ డీఈఈ రామోజీ నాయక్

గన్నవరం, సెప్టెంబరు 17 : ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగా హన సదస్సులు నిర్వహిస్తున్నట్టు హౌసింగ్ డీఈఈ ఎం.రామోజీనాయక్ తెలి పారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, పీఎంఏవై లబ్ధిదా రులు మార్చి 2025లోగా ఇళ్లు నిర్మించుకోవాలని, లేకపోతే పథకం వర్తించద న్నారు. లబ్ధిదారులు నిర్మాణం చేపడితే దశల వారీగా బిల్లులు వస్తాయన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు ప్రభుత్వం ఇస్తుందనేది వదంతులు మాత్రమే నని చెప్పారు. ఇంటికి రూ.1.80 లక్షలు మాత్రమే వస్తాయన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా ఈ నెల 28న లబ్ధిదారులకు ఒక రోజు అవగాహన సదస్సు 'మన ఇల్లు మన గౌరవం' పేరున జరుగుతుందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో 26న జరుగుతుందన్నారు. ఆ లేఅవుట్లలో మౌలిక వసతులు లేక పోతే సంబంధిత శాఖ అధికారులకు వెంటనే ఆదేశాలిచ్చి సమస్యల పరిష్కా రానికి కృషి జరుగుతుందన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పీఎం ఏవై 2.0 డిమాండ్ సర్వే చేస్తారన్నారు. గతంలో ఇల్లు మంజూరై నిర్మాణం చేప ట్టకపోతే వెంటనే పనులు ప్రారంభించుకోవాలన్నారు. లేకపోతే ఏప్రిల్ నుంచి ఆ లబ్ధిదారుని పేరున ఎలాంటి ఇంటి స్కీము వర్తించదని తెలిపారు. ఏఈఈ ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నేతృత్వంలో జిల్లా మరింత అభివృద్ధి : వేదవ్యాస్

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 17 : కూటమి ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామ్యం కావడంతో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి మరిన్ని నిధులు అందిస్తారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్ అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన కార్యాలయం వద్ద ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుడమేరు పొంగడంతో విజ యవాడ మహానగరంతో పాటు పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని, కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. ప్రధాని నేతృత్వంలో కేంద్రం తన వంతుగా సాయం అందిస్తుందని వేదవ్యాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేశారు.



భవానీ ద్వీపం, బెరంపార్కు తదితర ప్రాంతాలలో వరద మిగిల్చిన నష్టాన్ని పరిశీలిస్తున్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, మంత్రికి వివరిస్తున్న అధికారులు

పర్యాటక నష్టం పూడ్చలేనిది!

భవానీ ద్వీపం, బెరం పార్కులకు తీవ్ర నష్టం

తిరిగి పునరుద్ధరణకు చర్యలు

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : కృష్ణానదికి వచ్చిన రికార్డు స్థాయి వరద కారణంగా పర్యాటక ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వ సహాయం కోసం చర్యలు తీసుకుంటానని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం సాయంత్రం కృష్ణా వర దల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న భవానీ ఐల్యాండ్, హరిత బెరం పార్కులను మంత్రి పరిశీలించారు. భవానీ ఐల్యాండ్, బరం పార్కులలో జరిగిన నష్టాన్ని ఏపీటీడీసీ డీవీఎం చైతన్య, బెరం పార్కు, ఐల్యాండ్ యూనిట్ మేనే జర్లు శ్రీనివాస్, సుధీర్, బోటింగ్ మేనేజర్ నాగరాజు, ఇంజ నీరింగ్ విభాగానికి సంబంధించి ఎస్ఈ ఈశ్వరయ్య, ఈఈ శ్రీనివాసరావులు మంత్రికి వివరించారు. వరదల కారణంగా తన పుట్టినరోజు అయినప్పటికీ భవానీ ద్వీపం,



బోటుపై ద్వీపం పరిశీలనకు వెళుతూ..

బెరంపార్కులను ఆయన పరిశీలించారు.

ముందుగా బెరం పార్కులోకి ఎంత వరద వచ్చిందో తెలుసుకున్నారు. బోట్లకు ఏర్పడిన డ్యామేజీలను పరిశీ లించారు. కొట్టుకు వచ్చిన చెత్త చెదారం, తొలగింపు పనులు పరిశీలించారు. బెరం పార్కులోకి పెద్ద ఎత్తున వచ్చిన మట్టి తొలగింపును కూడా ఆయన పరశీలించారు. పార్కులలోని కాటేజీలలో ఫర్నిచర్ దెబ్బతినటాన్ని పరిశీ లించారు. పరుపులు, కాట్‌లు, ఇతర ఉపకరణాలకు ఏర్ప డిన డ్యామేజీని పరిశీలించారు. కాన్ఫరెన్స్ హాల్‌లో స్టాండ్ ఏసీలు దెబ్బతిన టాన్ని పరిశీలించారు. అనంతరం బోటుపై భవానీ ఐల్యాండ్ వెళ్లి మేట వేసుకుపోయిన మట్టిని పరిశీలించారు. దెబ్బతిన్న పార్కులు, ఫ్లవర్ గార్డెన్స్, మేజ్ గార్డెన్, రోబోటిక్ పార్క్, గేమింగ్ జోన్‌లను పరిశీలించారు. కాటేజీలలో పేరుకుపోయిన మట్టి, దెబ్బ తిన్న ఫర్నిచర్ వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులు మంత్రికి రూ. 10 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు నివేదిక ఇచ్చారు. రోజువారీ లక్షలాది రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తున్న విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకువ చ్చారు. రాష్ట్రంలోనే ముఖ్యమైన భవానీ ఐల్యాండ్, బెరం పార్కులు దారుణంగా దెబ్బతినటం పట్ల మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండింటికీ జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులకు చెప్పారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి ప్రభుత్వ పరంగా సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

టూరిజం-పర్యాటక అవార్డులకు

దరఖాస్తుల ఆహ్వానం

కృష్ణలంక, సెప్టెంబరు 17 : ఆంధ్రప్ర దేశ్ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్క రించుకొని పర్యాటక ఎక్సలెన్స్ 2023-24 సంవత్సరానికిగాను 38 విభాగాలకు సంబం ధించి 41 అవార్డులకు దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్టు జిల్లా పర్యాటక శాఖ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉత్తమ కార్యనిర్వహణ పద్ధతులు అవలంబించిన టూర్ ఆపరేటర్లు, ట్రావెల్స్, హోటల్ తదితర సంబంధిత సంస్థల వారు డబ్ల్యు.డబ్ల్యుడ బ్ల్యు.టూరిజం.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవ చ్చని, దరఖాస్తులను ఈనెల 22వ తేదీ లోగా కార్యాలయ పనివేళల్లో ముఖ్య కార్యనిర్వా హణ అధికారి, ఏపీ టూరిజం అథారిటీ, 5వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోన గర్, విజయవాడ-520007వారి కార్యాలయం నందు అందజేయాలన్నారు.

20 నుంచి షటిల్ పోటీలు

గన్నవరం: ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పురుషుల 45ఏళ్లలోపు, 45ఏళ్ల పైన ఉన్న వారికి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 20, 21, 22 తేదీలలో గన్నవరం కేవీఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు కేవీ ఆర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షుడు కేవీ రమణ, కార్యదర్శి కేవీ ఆర్ కిషోర్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ప్రతి రోజు సాయంత్రం 4గంటల నుంచి పోటీలు జరు గుతాయన్నారు. తొలిరోజు పోటీలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతి థిగా పాల్గొని ప్రారంభిస్తారని చెప్పారు. రెండు విభాగాల్లో విజేతలకు వరుసగా రూ.12వేలు, రూ.8వేలు, రూ.5వేలు, రూ.3 వేలు, షీల్డులు అందజేస్తామన్నారు. బెస్ట్ ప్లేయర్‌లకు రూ.2వేలు, పోటీలలో పాల్గొనే క్రీడా కారులకు భోజన వసతి కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 98850-68099, 91771-05146, 79812-61897 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

అక్టోబరు 3 నుంచి

తాళం భజన, కోలాటం పోటీలు

ఘంటసాల : మండల పరిధిలోని చిట్టూర్పు శివాలయం వద్ద దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో తాళం భజన, మురళీకో లాటం పోటీలు అక్టోబరు 3 నుంచి 11వ తేదీ వరకు ప్రతీరోజు సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తు న్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుత్తికొండ వరప్రసాద్ తెలిపారు. ప్రథమ రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేలు, తృతీయ బహుమతిగా రూ.3 వేలు నగదు అందజేస్తా మని, ఈ నెల 26వ తేదీ లోగా పోటీదారులు వివరాలతో నమోదు చేసుకోవాలని, సమా చారం కోసం 9247443763కి ఫోన్ చేయాల న్నారు.

ప్రభుత్వానికి మాట రాకుండా చూడండి

అధికారులతో మంత్రి ఆనం

దసరా ఏర్పాట్లపై సమగ్ర నివేదిక

వన్‌టౌన్, సెప్టెంబరు 17 : దుర్గామల్లేశ్వర దేవస్థా నంలో వచ్చే నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగ నున్న దసరా మహోత్సవాల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వానికి మాటరాకుండా ఏర్పాట్లు చేయాలనిదేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సెక్రటేరియ ట్‌లో ఈవో రామారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణలు ఏర్పాట్లపై మంత్రికి నివేదిక సమర్పించారు. భక్తులకు కల్పిస్తున్న మౌలిక సదు పాయాలు, దర్శనాలు, పూజలు, తదితర అంశాలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సౌకర్యాల కల్పనలో అల



దసరా ఏర్పాట్లపై అధికారులతో మంత్రి ఆనం సమీక్ష

సత్వం కనిపించరాదన్నారు. మంత్రిని కలిసిన వారిలో అద నపు కమిషనర్ కె.రామచంద్ర మోహన్, చీఫ్ ఇంజనీర్ శేఖ ర్‌లు ఉన్నారు.

దేవదాయ కమిషనర్ కార్యాలయంలో..

దసరా ఉత్సవాల నిర్వహణపై మంగళవారం గొల్లపూడి లోని కమిషనరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వ హించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు దేవస్థానం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, దసరా ఉత్సవాల నిర్వహణ లపై సమావేశంలో పలు అంశాలను చర్చిం చారు. పనులన్నింటినీ సకాలంలో పూర్తి చేయా లని అధికారులు పలు సూచనలు చేశారు. కమి షనర్ ఎస్.సత్యనారాయణ, దుర్గగుడి ఈవో రామారావు, సీఈ శేఖర్, ఏడీసీ చంద్రకుమార్, జాయింట్ కమిషనర్ (ఎస్టేట్) చంద్రశేఖర్ అజాద్, ఆలయ వైదిక సిబ్బంది, ఈఈలు లింగం రమాదేవి, కె.వి.ఎస్. కోటేశ్వరరావు, ఏఈ వోలు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో సమావేశం

దసరా ఉత్సవాల సందర్భంగా దేవస్థానంలో భక్తుల సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లపై అనుసరించాల్సిన విధి విధా నాల రూపకల్పనకు విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్ట రేట్‌లో బుధవారం సమీక్షా సమావేశం జరగనుంది.



చంద్రబాబును కలిసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, సిబ్బంది

వరద బాధితులకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వితరణ

భారతీనగర్ : ఇటీవల వరదల కారణంగా నష్టపోయిన వారిని ఆదుకునే నిమిత్తం తమ వంతు వితరణగా ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ యాజ మాన్యం, విద్యార్థులు ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం కలిసి యాజమాన్యం తరఫున రూ.5లక్షలు, విద్యార్థులు తరఫున రూ.4లక్షల చెక్కును అందజేశారు. ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థు లను ముఖ్యమంత్రి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్‌చైర్మ న్ పరిమి నరేంద్రబాబు, డైరెక్టర్ పరిమి పవన్ చంద్, అకడమిక్ డైరె క్టర్ డేవిడ్ రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీఆర్వోపై వైసీపీ నేత భర్త దురుసు ప్రవర్తన!

చల్లపల్లి : కొత్తమాజేరు సర్పంచ్ భర్త కళ్లేపల్లి లక్ష్మీనారాయణ గ్రామ వీఆర్వో ఓగిరాల నాగమల్లేశ్వరరావు పట్ల అనుచితంగా ప్రవర్తిం చాడు. దురుసుగా ప్రవర్తించటంతోపాటు వీఆర్వో బ్యాగ్‌ను బయటకు విసిరేసి అవమానించాడు. మంగళవారం గ్రామ సచివాలయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలో వరద బాధితులు 66 మంది ఉండగా, బాధితుల బ్యాంకు ఖాతాలు సేకరించేందుకు మాజేరు వీఆర్వో తోపాటు పురిటిగడ్డ వీఆర్వో కిరణ్ సైతం గ్రామానికి వచ్చి సుమారు 45మంది బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించగా వాటిని తీసుకుని కిరణ్ చల్లపల్లి వెళ్లాడు. మధ్యాహ్నం మిగిలిన వారి వివరాలు సేకరించా లని అనుకున్నారు. ఈ విషయమై తనకు సమాచారం ఇవ్వకుండా జాబి తాలు తీసుకువెళ్లటం ఏమిటనీ, ఇష్టానుసారం వ్యవహరిస్తున్నావంటూ సర్పంచ్ భర్త వీఆర్వోపై వాగ్వాదానికి దిగినట్టు తెలుస్తోంది. ఆగ్రహంతో వీఆర్వో బ్యాగ్‌ను బయటకు విసిరేసి దురుసుగా ప్రవర్తించడంతో గ్రామ పెద్దలు వివాదం పెద్దదికాకుండా లక్ష్మీనారాయణతో క్షమాపణలు చెప్పి స్తామంటూ వీఆర్వోకు సర్దిచెప్పారు. వీఆర్వో ఎటువంటి ఫిర్యాదు చేయ నప్పటికీ ఈ విషయమై సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేసింది.

బడి భోజనంపై అవగాహన పెంచాలి

అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ



మచిలీపట్నం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో, ఆహారపట్టికను అమలుచేసే విషయంలో ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు పాఠశాలల్లో పెడు తున్న భోజనం ఇష్టంగానే తింటున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో వాడే ఫోర్టిఫైడ్‌బియ్యంలో ఫోలిక్‌యాసిడ్, విటమి న్‌బి-12 వంటి ఎనిమిదిరకాల పోషకాలు కలిగి ఉన్నాయన్నారు. ఈ ఆహారం తినడం వలన ఒత్తి డికి గురికారని, మధుమేహం నియంత్రించ బడు తుందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు ఈ విష యాన్ని తెలియజేసి నూటికి నూరుశాతం పిల్లలను చైతన్యవంతంచేయాలన్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకంను తరచూ పరిశీలించా లని సూచించారు. పాఠశాలల్లో రక్షిత మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. డీఈవో తాహెరా సుల్తానా మాట్లాడుతూ, జిల్లాలోని 1348 పాఠశా లల్లో 87,276 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వీరిలో 97.45శాతంమంది పిల్లలు మధ్యాహ్న భోజనం చేస్తున్నారని చెప్పారు. పలు వురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వారంలో రెండు రోజులపాటు పులిహోర పెడుతున్నారని, దానిని ఒకరోజుకు కుదించాలని సూచించారు. కోడి గుడ్లను ఉడికించి ఇస్తున్నారని, కోడిగుడ్డు పొరుటు, బజ్జీగాను ఇస్తే బాగుంటుందని అన్నారు. రాగిజా వలో కలిపే బెల్లం సరిగా లేకపోవడంతో తీసుకోవ డానికి పిల్లలు ఇష్టపడటం లేదని, రాగి లడ్డు, లేదా బిస్కెట్‌ల రూపంలో ఇవ్వాలని ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆహారపట్టికలో మార్పులు చేస్తూ ప్రభుత్వానికి నివేదికను పంపుతామన్నారు. సమా వేశంలో ఎంఈవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యా యులు పాల్గొన్నారు

అర్హులందరికీ ఇళ్లు..

ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన పథకం ద్వారా పట్టణ, గ్రామీణప్రాంతాలలో అర్హులైన వారందరికీ సొంత ఇంటి నిర్మాణాలు చేస్తామని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ప్రధానమంత్రి మోదీ ఒడిసా లోని భువనేశ్వర్‌లో 'ప్రధానమంత్రి అవాస్ యోజ న-అర్బన్2.0పథకాన్ని' మంగళవారం లాంఛనంగా ప్రారంభించగా కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి వర్చువల్ పద్ధతిలో కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో గృహ నిర్మా ణానికి ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రా లను కలెక్టర్‌చేతుల మీదుగా అందజేశారు. త్వరిత గతిన లబ్ధిదారులు గృహనిర్మాణాలను పూర్తిచేయా లని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో గృహనిర్మాణసంస్థ ఈఈ ఎస్ వెంకట్రావ్, మచిలీ పట్నం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపి రాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో మౌలిక వసతులకు కృషి : లక్ష్మీ షా



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 17 : మచిలీపట్నం లోని వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆశించిన విధంగా అడ్మిషన్లు జరగలేదని, కళాశాలలో అడ్మిషన్లు పెరిగేందుకు కృషి చేస్తానని మౌలిక సదుపాయాల కల్పన మేనిజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా అన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అరకొర వసతులపై ఆయన అసం తృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులు ఉదయం నుంచి స్కానింగ్ రూమ్ వద్దపడిగాపులు పడుతూ క్యూలో ఉండటాన్ని గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని లక్ష్మీ షాకు వైద్యులు తెలిపారు. మరో నాలుగు నెలల్లో మెడికల్ కళాశాలలో రెండో సంవత్సరం విద్యార్థులు ప్రవేశిస్తున్నారని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కళాశాల అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేస్తోంద న్నారు. ఆసుపత్రిలో అంబులెన్స్ సర్వీసుల కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఈ సంద ర్భంగా లక్ష్మీషా తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.



గడపకో గాథ!

(5వ పేజీ తరువాయి)

పరి'శ్రమ' బురదపాలు

విజయవాడకు చెందిన జంపన దుర్గాప్రసాద్ కబేళా ప్రాంతంలో గౌరాంగ ఇంపోర్ట్స్ పేరుతో ఫోర్ కలర్ రోటో గ్రేవియర్ ప్రింటింగ్ యూనిట్‌ను మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్నారు. 800 గజాల స్థలాన్ని అద్దెకు తీసుకుని రూ.కోటీ 50 లక్షలతో ఈ యూనిట్ ఏర్పాటు చేశారు. ఇది ప్యాకేజింగ్ ఫిల్మ్ ప్రిటింగ్. కొద్దిరోజుల క్రితం బుడమేరు వరదలకు యూనిట్‌లోకి తొమ్మిది అడుగుల వరకు నీరు చేరింది. దీంతో యూనిట్‌లో మిషనరీ మొత్తం తడిసిపోయింది. ఆటోమెటిక్ ప్రింటింగ్ మిషన్, ప్రింటింగ్ డిజైన్ సిలిండర్స్, స్టాక్ గోడౌన్ తొమ్మిది రోజులుపాటు నీళ్లలో ఉండిపోయాయి. ఒక్కో సిలిండర్ విలువ రూ.50-60వేలు ఉంటుంది. రూ.2 లక్షల విలువ చేసే డ్రైవ్స్ నిండా బురద పట్టేసింది. విద్యుత్ సరఫరా ప్యానల్ బోర్డులు, మిషనరీ, సరుకు మొత్తం బురద పాలయ్యాయి. మొత్తంగా ఈ వరద ఆయనకు రూ.కోటి నష్టాన్ని మిగిల్చింది. నీరు తగ్గినా మిషనరీ, రసాయనాల నిండా బురద చేరడంతో దుర్వాసన రావడం మొదలైంది. దీంతో చుట్టుపక్కల వారు గొడవ చేయడం మొదలుపెట్టారు. అగ్నిమాపక వాహనాలను పిలిపించుకుని మొత్తం శుభ్రం చేయించుకున్నారు. మిషనరీ ఆన్ చేయాలని ఉన్నా ఏం జరుగుతుందో తెలి యదని, ఇన్సూరెన్స్ వస్తుందో తెలియదని దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రింటింగ్ రంగంలో స్థిరపడిన దుర్గాప్రసాద్ మళ్లీ దీన్ని ప్రారంభించాలనుకున్నా కొత్త యూనిట్ ఏర్పాటు చేసినట్టే అవుతుంది.

రూ.లక్ష ఉంటేనే కోలుకోగలం : ఎస్‌కే బాజీ, రాజీవ్‌నగర్



ప్రకాష్‌నగర్‌లో గ్యాస్‌స్టౌ రిపేరు షాపు నిర్వహిస్తున్నా. మాకు ముగ్గురు పిల్లలు. బుడమేరు వరదలకు ఇల్లు, షాపు మునిగిపోయాయి. రూ.4లక్షల నష్టం వచ్చింది. రిపేర్లకు ఇచ్చిన స్టౌలు కొట్టుకుపోయాయి. కొత్త స్టౌవ్‌లు వరదలో పోయాయి. సర్వీసింగ్ సామగ్రి మొత్తం పోయింది. ఇప్పుడు రూ.లక్ష ఉంటే గానీ షాపును తెరుచుకోలేను. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఇంటి అద్దె, షాపు అద్దె చెల్లించలేని పరిస్థితి.

రూ.50 లక్షలు నష్టపోయా : కె.నాగేశ్వరరావు, అజిత్‌సింగ్‌నగర్



కల్లే వారి వీధిలో నివాసం ఉంటున్నా. తలవెంట్రుకల ఎక్స్‌పోర్ట్ చేస్తుంటాను. మా ఇంటికి కిందనే గొడౌన్ ఉంది. అందులో రూ.30లక్షల సరుకు ఉంది. ఏడాది క్రితం రూ.22లక్షలతో ఇన్నోవా కారు కొనుగోలు చేశారు. మూడు నెలల క్రితం ఎలక్ట్రికల్ కారు కొన్నాను. ఈ వరదలకు రెండు కార్లు నాశనమయ్యాయి. రూ.50లక్షల వరకు సరుకు నష్టపోయాను.

పరిశుభ్రతతో ఆరోగ్యం



చల్లపల్లిలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో విద్యార్థుల మానవహారం

చల్లపల్లిలో స్వచ్ఛతా హీ సేవ


పక్షోత్సవాలు ప్రారంభించిన కలెక్టర్

విద్యార్థుల ర్యాలీ, మానవహారం

చల్లపల్లి, సెప్టెంబరు 17 : ప్రజల్లో స్వచ్ఛత, పరిశుభ్రతలపై సామాజిక స్పృహ కలి గించేందుకు ప్రభుత్వం స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మాన్ని ప్రారంభించినట్టు కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవా లను మంగళవారం చల్లపల్లిలో కలెక్టర్ ప్రారంభిం చారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి స్థానిక జడ్పీహైస్కూల్ వద్ద మొక్కలు నాటి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. చల్లపల్లి ప్రధాన సెంటర్లో మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రతపై సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. చెత్తను రోడ్లపై వేయరాదనీ, ఇంటిలోనే చెత్తను రీ సైక్లింగ్ చేసు కోవాలని సూచించారు. స్వచ్ఛ చల్లపల్లిలో ప్లాస్టిక్ నిషేధం అమలుచేయాలన్నారు. పరిశుభ్రతా అంశాలపై విద్యార్థులు అవగాహనతో ఉండి తోటి వారిని చైతన్యం చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, స్వచ్ఛభారత్ స్ఫూర్తిగా చల్లపల్లి స్వచ్ఛసైనికులు నిరంతరం శ్రమించి స్వచ్ఛ సుందర చల్లపల్లికి దేశంలోనే ప్రత్యేకస్థానం లభించేలా కృషిచేశార న్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ నడుంకట్టాలనీ, చెట్లను నాటి సంరక్షించాలని సూచించారు. చల్లపల్లి స్ఫూర్తితో స్వచ్ఛ గ్రామా లుగా తీర్చిదిద్దాలన్నారు. డీపీవో నాగేశ్వరనాయక్, జడ్పీ సీఈవో ఆర్‌సిహెచ్.ఆనంద్‌బాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, వైస్‌ఎం పీపీ మోర్ల రాంబాబు, డీఎల్‌పీవో ఐ.జ్యోతిర్మయి, డీపీఆర్‌సి డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఎ.అరుణకుమారి, ఎంపీడీవో సిహెచ్.చినరాట్నాలు, స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డిఆర్‌కె.ప్రసాద్, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలు, వివిధ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	119, 128, 139
చికెన్ విత్ స్కిన్	236
చికెన్ స్కిన్‌లెస్	246

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.45

ఎంజీ నగర్ కాలనీ పనుల పరిశీలన



హనుమాన్‌జంక్షన్,సెప్టెంబరు 17 : గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి గ్రామ పంచా యతీ కృషి చేస్తోందని బాపులపాడు సర్పంచ్ సరిపల్లి కమలాబాయి తెలిపారు. ఇటీవల భారీ వర్షాలు కారణంగా ముంపునకు గురైన ఎంజీ నగర్ కాలనీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను మంగళవారం సర్పంచ్ పరిశీలించారు. ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, ఈవో సీహెచ్ ప్రసాద్, అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు, నాగరాజు, సత్తార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 17: స్థానిక విజయవాడ రోడ్డులోని మూలకొట్టు సెంటర్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పనవీడు గ్రామానికి చెందిన బోగోలు వెంకటేష్ (28) దుర్మరణం చెందాడు. మృతుడు విజయవాడ వైపు నుంచి ద్విచక్ర వాహనంపై జంక్షన్ వస్తుండగా రోడ్డు మార్జిన్‌లో నిలిపివున్న టిప్పర్ వాహనాన్ని ప్రమాదవశాత్తు ఢీ కొన్నాడు. దీంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. గన్నవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

ఉరుసు మహోత్సవం నేడు

గన్నవరం, సెప్టెంబరు 17 : ముస్తాబాద కొండపైనున్న ముస్తఫావలి అవులియా కరం వారి 59వ ఉరుసు మహోత్సవానికి దర్గాను సిద్ధం చేశారు. బుధవారం రాత్రి జరిగే ఉరుసు మహోత్సవం మహబూబ్ సుభాని జెండాల వద్ద గల ముజావర్ల ఇంటి నుంచి పకీర్ల ఖవాలీలతో, మేళతాళలతో బయలుదేరి గ్రామ ప్రధాన వీధుల్లో తిరిగి గురువారం తెల్లవారు ఝామున 4 గంటలకు కొండపై ఉన్న దర్గా వద్దకు ఉరుసు (సందల్) చేరుతుందన్నారు.

చంద్రబాబుతోనే పేదల కల సాకారం

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, సెప్టెంబరు 17 : గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కోసం అనేక మంది రైతులు భూములిచ్చారని కానీ రైతులను జగన్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మండిపడ్డారు. భూములిచ్చిన రైతులకు నగదు చెల్లించలేదన్నారు. టీడీపీతోనే పేదల కల సాకారం అవుతుందన్నారు. మండలంలోని మర్లపాలెంలో ప్రధాన మంత్రి అవాస యోజన పథకం కింద నిర్మించిన ఇళ్లను మంగళవారం అధికారులు, టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, లబ్ధిదారుల నుంచి కూడా డబ్బులు వసూలు చేశారని ఇందుకు తానే సాక్ష్యం అన్నారు. ఇదేమని జాయింట్ కలెక్టర్‌ను ప్రశ్నిస్తే ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపించారు. లబ్ధిదారులకు ప్రతి ఇంటికి రూ.1.80 లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీలు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఎంపీడీవో ఇ.సత్యకుమార్, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్, ఏఈ ఎం.సురేష్, టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, కంభంపాటి విశ్వేశ్వరరావు, జాస్తి మురళీకృష్ణ, కంభంపాటి బాబీ, కంభంపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.



మర్లపాలెంలో ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

వినతుల స్వీకరణ..

స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. పెద్ద ఎత్తున ప్రజలు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకొచ్చారు. కొన్నిటిని సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. శ్రీనగర్ కాలనీకి చెందిన కె.ఆంజనేయ ప్రసాద్ రాజధాని అభివృద్ధి కోసం రూ.10వేలు చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేయాలని కోరుతూ ఎమ్మెల్యే యార్లగడ్డకు అందజేశారు. అలాగే చిన అవుటపల్లి పుణ్యాచారిటీస్, కమ్మవారి ఐక్య సేవా సమితి సహకారంతో బుడమేరు వరదల్లో సర్వం కోల్పోయిన విలేకరులకు రూ.5వేల నగదు, వంట సామాగ్రి, దుస్తులు, దుప్పట్లు అందజేశారు. పుణ్యా ఛారిటీస్ కార్యదర్శి జాస్తి విజయభూషణ్ కుమార్, కమ్మవారి ఐక్య సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పరుచూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్



గన్నవరం ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

కంకిపాడు, సెప్టెంబరు 17 : రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు కంకిపాడు సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ, వరదల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించిన తీరు అమోఘమన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని మంత్రిగా ఉండటంతో రాష్ట్ర అభివృద్ధికి అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు దివి రోహిణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరవల్లి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో నిలిపిన లోకనాయకుడు ప్రధాని మోదీ అని బీజేపీ నాయకులు తోట మురళీధర్ అన్నారు. వీరవల్లి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మోదీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాణీవిద్యానికేతన్ ప్రిన్సిపాల్ నందిగం రవికుమార్ కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ఆంజనేయులు, జింకా నలగా మరాజు, జలసూత్రం రామాంజనేయులు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

గన్నవరం : ప్రధాని మోదీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు నాదెండ్ల మోహన్, లఖమరాజు మల్లికార్జునరాజు, కానూరు శేషుమాధవి, కురుమద్దాలి ఫణికుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్ము రాజేష్, శేషుబాబు, శ్రీనివాసరావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

జిల్లా వైద్యాధికారి డాక్టర్ గీతాబాయి



పెదఅవుటపల్లి పీహెచ్‌సీలో ఆరోగ్యవైద్యసిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్న డాక్టర్ గీతాబాయి

ఉంగుటూరు, సెప్టెంబరు 17 : చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే నేషనల్ డీవార్మింగ్ డే ధ్యేయమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని విజయవంతం చేయటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిణి (డీఎంఅండ్‌హెచ్‌వో) డాక్టర్ గీతాబాయి అన్నారు. మండలంలోని పెదఅవుటపల్లి పీహెచ్‌సీని మంగళవారం ఉదయం ఆమె సందర్శించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగు పీహెచ్‌సీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందజేసే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై ఆరోగ్యసిబ్బందికి దిశా-నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెదఅవుటపల్లి పీహెచ్‌సీ హెచ్ఎస్ చంద్రశేఖర్, ఎంపీహెచ్‌ఈవో జీవకాంత్‌రాజు, ఆత్కూరు పీహెచ్‌సీ హెచ్ఎస్ ఏ.నాగమల్లేశ్వరరావు, ఎల్‌టీ భాస్కరరావు, స్టాఫ్‌నర్సులు, ఏఎన్ఎంలు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

●ఉంగుటూరు, ఇందుపల్లి, పెదఅవుటపల్లి, ఆత్కూరు పీహెచ్‌సీల పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన (ఆల్బెండజోల్) మాత్రలను టీడీపీ మండల అధ్యక్షుడు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, యలమర్రు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.శ్రీనివాస్ ఆత్కూరు పీహెచ్‌సీ హెచ్ఎస్ అంకారి నాగమల్లేశ్వరరావు, టీడీపీ గ్రామాధ్యక్షుడు అట్లూరి రామ్‌కిరణ్, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం మంజుల, ఏఎన్ఎం మాలతి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి

కంకిపాడు : విద్యార్థులు ఆరోగ్యంపై పూర్తిగా దృష్టి పెట్టాలని ఎంపీడీవో అనూష అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నులిపురుగుల మందు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగు మందు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ప్రసాద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : పిల్లలకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా అవసరమని విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు నులిపురుగు నివారణ మాత్రలు అందజేస్తున్నామని డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. కోడూరుపాడు స్కూల్‌లో జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం అల్బెండాజోల్ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఫణికుమార్, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, ఏఎన్ఎం సుభాషిణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అల్లాపురంలో..

గన్నవరం : మండలంలోని అన్ని పాఠశాలల్లో నులి పురుగుల నివారణ మందులను మంగళవారం వేశారు. అల్లాపురం ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్నబాబు విద్యార్థులకు మందులు వేశారు. ఉప సర్పంచ్ ఆవుటపల్లి శివ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు నిత్యావసరాలు



నిత్యావసరాలు అందజేస్తున్న నాయకులు

పెనమలూరు, సెప్టెంబరు 17 : సాటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు ఆపదలో అండగా నిలబడి అతనికి సాయమందించడమేనిజమైన మానవత్వం అని రిటైర్డు ఐపీఎస్ అధికారి రవీంద్రనాథ్‌బాబు అన్నారు. మంగళవారం యనమలకుదురు నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో ఇటీవల వరదల కారణంగా ఇబ్బందులు పడ్డ పెద పులిపాక శ్రీనగర్‌కాలనీ, యనమలకుదురులోని నాయీ బ్రాహ్మణ కుటుంబాలకు న్యూస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, పనిముట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం కనకారావు, గుంటుపల్లి మహేశ్వర రావు, ద్రాక్షారపు సూరిబాబు, ఆకునూరి సుబ్బారావు, తెన్నేటి ప్రకాష్, అయోధ్య సత్యనారాయణ, వణుకూరు విక్రమ్, పరసా బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

బధిర విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 17: స్థానిక నూజివీడు రోడ్డులోని ఆదిత్య బధిర విద్యాలయంలో స్థానిక వ్యాపారవేత్త నూలు నరసింహ రావు ధనలక్ష్మి దంపతులు మంగళవారం విద్యార్థులకు అన్నదానంతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. తన మనుమరాలు చిరంజీవి ఆధ్యా పుట్టిన రోజును పురస్కరించుకొని సేవా కార్యక్రమం నిర్వహించారు. నరసింహారావు కుటుంబ సభ్యులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణ, కరస్పాడెంట్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

గన్నవరం, సెప్టెంబరు 17 : దావాజీగూడెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బొబ్బా సుబ్బారావు(63) గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం రాత్రి మందుల కోసం దగ్గరలోని మెడికల్ దుకాణానికి వెళ్లి మందులు తీసు కుంటూ ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య ఉంది. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు టీడీపీ నాయకులు రూ.12వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్ల ఏర్పాట్ల తనిఖీ

కడవకొల్లు(ఉయ్యూరు), సెప్టెంబరు 17 : కడవకొల్లు గ్రామసచివాలయంలో మంగళవారం ప్రిపెయిడ్ స్మార్ట్‌మీటర్ ఏర్పాటు ప్రక్రియను ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కృష్ణనాయక్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో ముందుగా ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మీటర్ల ఏర్పాటుతో నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు.

స్వచ్ఛతా హీ సేవతో గ్రామాల పరిశుభ్రత

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



కానూరులో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, సెప్టెంబరు 17 : స్వచ్ఛతా హీ సేవతో గ్రామాల పరిశుభ్రత సాధ్యపడుతుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు కానూరు గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కానూరులో మొక్కలు నాటారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి ముప్పా రాజా, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు వెలగపూడి శంకరబాబు, అంగిరేకుల మురళి, దోనేపూడి రవికిరణ్, షేక్ సమీర్, గుంటుపల్లి శ్రీనివాస్, మాదు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన అవసరం

కంకిపాడు : స్వచ్ఛత, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరముందని కంకిపాడు మాజీ ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. మండలంలోని ఈడుపుగల్లులో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సర్పంచ్ పందిపాటి ఇందిరతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనూష, సర్పంచ్ పందిపాటి ఇందిర, స్థానిక టీడీపీ నాయకులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

బాపులపాడులో..

హనుమాన్‌జంక్షన్ : పరిసరాల శుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నపుడే గ్రామం ఆరోగ్యంగా ఉంటుందని బాపులపాడు సర్పంచ్ సరిపల్లి కమలాబాయి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం బాపులపాడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్ర మంలో ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ దుట్టా శివన్నారాయణ, ఈవో సీహెచ్. ప్రసాద్, టీడీపీ నాయకులు వీరమాచనేని సత్యప్రసాద్, అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వర రావు,హైస్కూల్ హెచ్ఎం టీవీ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

గన్నవరం : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఆర్టీసీ కృష్ణాజిల్లా మేనేజర్ ఎ.వాణిశ్రీ అన్నారు. స్థానిక గన్నవరం ఆర్టీసీ డిపోలో స్వచ్ఛతే సేవ పక్షోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. సిబ్బందితో స్వచ్ఛత సేవా ప్రతిజ్ఞ చేయించారు. డిపో మేనేజర్ పి.శివాజీ, సూపర్‌వైజర్‌లు మధు, రజనీకాంత్, సురేష్, యూనియన్ నాయకులు నాగిరెడ్డి, కోటేశ్వర రావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం తీరుపై విద్యార్థినుల తల్లిదండ్రుల ఆందోళన



కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు

గన్నవరం, సెప్టెంబరు 17 : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినుల తల్లిదండ్రులు మంగళవారం ఆందోళన చేశారు. పాఠశాల హెచ్ఎం ఎస్ రవీంద్ర భవాని వైఖరిపై విద్యార్థినుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ తండ్రి నాగ ప్రసాద్, గాలీషా మాట్లాడుతూ, కళాశాలలో ఆడపిల్లలకు మరుగుదొడ్లు లేకపోవటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ కళాశాల కావడంతో తమ పిల్లలను ఇక్కడ చేర్పామని సరైన సదుపాయాలు లేవన్నారు. అదేమని అడిగితే పిల్లలను నోటికొచ్చినట్లు హెచ్ఎం తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినుల తల్లిదండ్రులు మోషే, విష్ణువర్ధన్‌రావు, బేగం, తేరేజమ్మ పాల్గొన్నారు.

కంకిపాడు వినాయక మండపం వద్ద అన్న సంతర్పణ



కంకిపాడు, సెప్టెంబరు 17 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి ఊరేగింపు కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి. కంకిపాడు ట్రావలర్స్ బంగ్లా వద్ద తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు జయప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, టీడీపీ, జనసేన పార్టీ సమన్వయకర్త ముప్పా రాజా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని కోలవెన్ను గ్రామంలో నిర్వహించిన గణనాథుడి ఊరేగింపులో కమ్మ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	119, 128, 139
చికెన్ విత్ స్కిన్	236
చికెన్ స్కిన్‌లెస్	246

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.5.45

మత్స్యకారుల సంఘం అధ్యక్ష పదవికి నాగరమేష్ నామినేషన్



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 17 : కృష్ణాజిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్ష పదవికి టీడీపీ నాయకుడు కొక్కిలిగడ్డ నాగ రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. మత్స్యశాఖ కార్యాలయంలో ఎన్నికల అధికారి జి. విజయకుమార్‌కు నాగరమేష్ నామినేషన్ పత్రాన్ని అందజేశారు. మాజీ జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తలారి సోమశేఖర్, చిన్నాపురం గ్రామసర్పంచ్ కాగిత గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



బందరు కోనేరుసెంటరులో ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్ బాపిరాజు, కూటమి నేతలు



బందరులో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత, చైర్‌పర్సన్ నాగకుమారి



గుడివాడలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కమిషనర్

ఉద్యమంలా స్వచ్ఛతా సేవ

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు17 : పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం సాధ్యమని, స్వచ్ఛతా హి సేవను ఉద్యమంలా చేపట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ ర్యాలీని ఆయన ప్రారంభించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, మరకాని సమతాకీర్తి, చిత్తజల్లు నాగరాము, దేవరపల్లి అనిత, పి.వి. ఫణికుమార్, గోకుల శివ, జనసేన గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తామని కోనేరుసెంటర్‌లో ప్రతిజ్ఞ చేశారు. తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో కానూరులో ముళ్ల కంపలను తొలగించారు. చిటికినేని అయ్యప్ప, పీత రాము, దివి మహేష్, బోలిశెట్టి నాని, గోపు వెంకట రమణ, వంకా కాశి, బొమ్మిడి ఏడుకొండలు, మోపిదేవి కృష్ణ, గోపు నరేష్ పాల్గొన్నారు. **పెడన:** స్వచ్ఛతా హి సేవ ర్యాలీని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, చైర్‌పర్సన్ కటకం నాగకుమారి , కమిషనర్ ఎం. గోపాలరావు ప్రారంభించారు. వైస్‌చైర్మన్ ఎండి ఖాజా, మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయూం, మాజీ వైస్‌చైర్మన్ పూలబాబు, వహబ్‌ఖాన్, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మట్టా శివపావని, కొసనం కరుణకుమారి, మాజీ కౌన్సిలర్ పరసా సూర్య నారాయణ, వరుదు రామకృష్ణ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పామర్తి జితేంద్ర తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ** : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, పురపాలక సంఘ ఉద్యోగులు స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేశారు. మెప్మా అధికారి సుజాత, మున్సిపల్ డీఈ ప్రవీణ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. **గుడివాడ రూరల్** : మల్లాయిపాలెంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనాథ్, బొమ్ములూరులో ఈవోపీఆర్డీ డి.వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ ఆధ్వర్యంలో డ్రైనేజీ పూడికతీత చేపట్టారు. మానవహారం నిర్వహించారు. **గుడ్లవల్లేరు** : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కృష్ణవేణి, పంచాయితీ కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.**ఘంటసాల** : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో కె.జె.శ్రీనివాస్ చంద్ పేర్కొన్నారు. స్వచ్ఛతా హి సేవలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని శుభ్రపర్చారు. విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, ఈవోపీఆర్డీ గుత్తికొండ కిషోర్, పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, ఎంఈవో-2 ఎండి.మోమిన్, ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **కోడూరు** : కోడూరులో స్వచ్ఛ తా హి సేవ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఆర్.శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ నాగ రేవతి ప్రతిజ్ఞ చేయించారు. మద్రే గంగయ్య, కొండవీటి సునీత, కాగిత రామారావు, కోట రాంబాబు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన కరుణ కుమార్, తోట సోమశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు. **నాగాయలంక** : గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కైతేపల్లి అంకాలు, ఎంపీడీవో జెకె.సీతారామ కుమార్, ఈవోపీఆర్డీ కె.అప్పల నరసమ్మ, పంచాయతీ కార్యదర్శి జె.పవన్ కుమార్, సచివాలయ, పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొని ప్రధాన సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. **అవనిగడ్డ రూరల్** : పులిగడ్డ ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి, స్వచ్ఛతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ దాసరి విజయకుమార్, ఉపసర్పంచ్ మం డలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, కార్యదర్శి అనిత, ప్రిన్సిపాల్ ఎస్.టి.పి.కుమార్ పాల్గొన్నారు. **చోరగుడి (పమిడిముక్కల)** : చోరగుడి సర్పంచ్ కందిమల్ల పూర్ణకుమారి, టీడీపీ నేత, మాజీ ఎంపీపీ లింగమనేని బాబూరావు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో మొక్కలు నాటి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డీవైఈవో పద్మారాణి, ఎంవి సుబ్బయ్య, బుల్లెట్ బాబి, కందిమల్ల సుబ్రమణ్యేశ్వరరావు, డీఎల్‌పీవో సంపత్‌కుమారి, ఎంపీడీవో విఠల్ పాల్, ఈవోపీఆర్డీ వెంకటేశ్వరరావు, నాగప్రసాద్ పాల్గొన్నారు. **పామర్రు** : ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ విస్తరణాధికారి జయప్రకాష్‌బాబు, కార్యదర్శి అబ్దుల్ సలీం, హెచ్‌ఎం ఇందిరారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కూచిపూడి** : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. కూచిపూడి జడ్పీ పాఠశాలలో విద్యార్థులు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి భవాని, హెచ్‌ఎం వెంకట సత్యప్రసాద్, ఉపాధ్యాయులు, సచివాలయ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయంలోనూ..



మోపిదేవి : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వరస్వామి ఆలయాల్లోనూ స్వచ్ఛతా హి సేవ సందర్భంగా ఆలయ ప్రాంగణా లను శుభ్రం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.ఎస్.చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.





ఎస్‌వీఎల్ క్రాంతి విద్యాసంస్థల విరాళం రూ.3.04 లక్షలు

అవనిగడ్డ : లంక గ్రామాల వరద బాధితులను ఆదుకునేందుకు ఎస్.వి.ఎల్.క్రాంతి విద్యాసంస్థలు రూ.3.04 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు అందజేశాయి. ఎస్.వి.ఎల్.క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రూ. 1.88 లక్షలు, డిగ్రీ కళాశాల విద్యార్థులు 1.16 లక్షలు సేకరించి అందజేశారు. కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



ఉషోదయ ఇంగ్లీషు మీడియం పాఠశాల రూ.2.87 లక్షల విరాళం

పామర్రు : ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం రూ.2,87,786 అందజేశారు. అప్సా రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపూడి మోహనరావు ద్వారా సీఎం సహాయ నిధికి అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఎండీ రఫీ తెలిపారు.



గణపతి లడ్డూ రూ.63 వేలు

గుడివాడ : బంటుమిల్లి రోడ్డులో యక్కలి మణిదీప్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలోని వినాయక చవితి పందిరిలో లడ్డూ ప్రసాదాన్ని రూ.63 వేలకు మండల శతామణిరావు మనుమలు పాడుకున్నారు.

టి.కొత్తపాలెంలో రూ.28 వేలు



నాగాయలంక : టి.కొత్తపాలెం బొమ్మ సెంటర్ చవితి పందిరిలో వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని వేలం వేయగా, ప్రముఖ వ్యాపార వేత్త బండ్రెడ్డి నాగ మల్లిఖార్జునరావు రూ.28 వేలకు దక్కించుకున్నారు.

అన్నసమారాధన

ఘంటసాల : బ్రహ్మంగారి గుడి సమీపంలోని ఉత్సవ పందిరిలో అన్న సమారాధన జరిగింది. తుమ్మల చౌదరిబాబు, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, పరుచూరి సుభాష్ చంద్రబోస్, భాను ప్రకాష్, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.









డేటా సైన్స్ అండ్ డేటా అనాలిసిస్‌పై శిక్షణ

గుడ్లవల్లేరు : శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు రియల్ టైమ్ అప్లికేషన్స్ ఆఫ్ డేటా సైన్స్ అండ్ డేటా అనాలిసిస్ అంశంపై 15 రోజుల శిక్షణను మంగళవారం ప్రారంభించారు. మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ ప్రాక్టీస్ మేనేజర్ మధు సాంకేతికోపన్యాసమిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, ఎం.ఆర్.సి హెచ్ శాస్త్రి, ఐటీ హెచ్‌వోడీ ఇందిర, మెంటార్ డాక్టర్ కవిత, డైరెక్టర్లు డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి ప్రసాద్, డాక్టర్ ఎం.కామరాజు పాల్గొన్నారు

సాహితీవేత్త ముదిగొండ శాస్త్రికి వావిలాల పురస్కారం



గుడివాడ : తెలుగు భాషా వికా స సమితి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరీ దేవాలయ ప్రాంగణంలో మంగళవారం అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు వావిలాల గోపాలకృష్ణయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సాహితీవేత్త ముదిగొండ నాగ వీరభద్ర శాస్త్రికి వావిలాల పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం.వి.ఆంజనేయులు, వికాస సమితి అధ్యక్షుడు డిఆర్‌బి ప్రసాద్, ఆలయ కమిటీ కోశాధికారి అయితా గోపాలకృష్ణమూర్తి, అర్యవైశ్య ప్రముఖులు తిరుపతయ్య, మానవతా ప్రతినిధులు విజయలక్ష్మి సీతారామస్వామి, వేణు గోపాలరావు, పద్మజ, గోపిరెడ్డి, వీరలక్ష్మయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు గుంటూరు వైద్య కళాశాల సాయం

చల్లపల్లి : వరద బాధిత కుటుంబాలకు గుంటూరు మెడికల్ కళాశాల 1990 బ్యాచ్ వైద్యబృందం సహాయమందించారు. చల్లపల్లి మండలం ఆముదార్లంక, గుంటూరు జిల్లా పెదలంక, జువ్వలపాలెంలో బాధితులకు సుమారు రూ.10 లక్షల వ్యయంతో సరుకులు పంపిణీ చేశారు. వైద్యబృందం ప్రతినిధి డాక్టర్ పీతా మల్లిఖార్జునరాజు, డాక్టర్ పుష్పరాజ్, డాక్టర్ యుగంధర్, వైద్యులు పాల్గొన్నారు. సర్పంచ్ నడకుదిటి ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులతో కలిసి బాధితులకు సహాయం అందజేశారు. ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, వెంకటరమణ, పున్నారావు, సునంద తదితరులు పాల్గొన్నారు.

మోదీ జన్మదినం సందర్భంగా అన్నదానం,రక్తదానం

గుడివాడ : ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా వలపర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం అన్న క్యాంటీన్‌లో 500 మందికి అన్నదానం చేశారు. చిగురుపాటి కుమారస్వామి, షేక్ బాజీ, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం టౌన్** : ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నాగలింగం అయోధ్య రామచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గుత్తికొండ రాజబాబు, కపర్ది పంతం వెంకట గజేంద్రరావు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.